తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
మంగళవారం
19 మార్చి 2024
పేజీలు : 08





వార్తా మెయిన్‌లో

# జిల్లాలో ప్రశాంతంగా ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

## పరీక్షా సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

# ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ప్రారంభం

**వివిధ సమస్యలకు సత్వర పరిష్కారం**

జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకట్రావు


వార్తా మెయిన్‌లో



# గౌరవించే సంస్కారం లేని విద్యాలయం చైర్మన్ వ్యవహార తీరు...?

**జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ విధానాన్ని సెంట్రల్ సెలబస్ పాఠశాలలో కూడా విధిగా అమలు జరపాలి..**

**ఖమ్మం బ్యూరో,మార్చి18 (జనంసాక్షి):** ఉర్దూ భాష అంటేనే అధికార భాషగా పేరు ఉంది. అలాంటి అధికార భాషను ఉర్దూభాషకు చెందిన పత్రికను, సదరు ఉర్దూ జర్నలిస్టును ఒక ప్రైవేట్ కేంద్ర విద్యాసంస్థ చైర్మెన్ చిన్న చూపుచూశారు. అంతే కాకుండా అనుచితంగా వ్యవహరిస్తూ..ఉర్దూ జర్నలిస్టు మనోభావాలను దెబ్బతీశారనేది సమాచారం. ఈ ఘటన ఖమ్మంలో చోటు చేసుకుంది. తెలుగు భాష పత్రికకాదు కదా. ఉర్దూతో మాకేం పని.. అయితే ఏంటి. మీకు ఫీజు రాయితీ కావాలన్నా ఇతర అంశాలు మాట్లాడాలన్నా. కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివించుకోవచ్చు కదా. మా సమయాన్ని ఎందుకు వృధా చేస్తున్నారు అని విద్యాసంస్థ చైర్మెన్ సదరు ఉర్దూ జర్నలిస్టు పట్ల అనుచిత వ్యాఖ్యలు చేశారనేది సమాచారం. సదరు ఉర్దూ జర్నలిస్టుతో ఒక ప్రైవేట్ కేంద్ర విద్యాలయ సంస్థ చైర్మన్ వ్యాఖ్యలు వివాదంగా మారాయి. ఉర్దూ భాష పత్రిక తనకు అవసరం లేదని ,ఉర్దూ భాషపత్రిక లో ఉన్నత స్థాయిలో ఉన్న సదరు ఉమ్మడి ఖమ్మం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ తో కూడా మీతో నాకేంటి పని అనేవిధంగా చులకనభావం, ఉర్దూ భాష పట్ల చిన్నచూపు అంతిమంగా వివక్షకు గురిచేసే విధంగా ఒకప్రైవేట్ కేంద్ర విద్యాలయ సంస్థ చైర్మన్ వ్యవహార శైలి ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక ప్రైవేట్ కేంద్ర విద్యాలయ సంస్థ చైర్మన్ కు పనిఒత్తిడి ఇతర బిజీ అంశాలు ఉన్నప్పటికీ. సదరు వ్యక్తి యొక్క పత్రిక ఏంటి. ఆ పత్రిక ఏ భాష.? ఆ భాషకున్న సముచిత స్థానం ఏంటి.?ఆభాషకు గల గౌరవం ఏంటి..? అనే అంశాలను పరిగణలోకి తీసుకోకుండా ఉర్దూ అంటేనే చిన్నచూపుగా చూస్తూ వివక్ష గురిచేసే విధంగా ఒక ప్రైవేట్ కేంద్ర విద్యాలయ సంస్థ చైర్మన్ వ్యవహరించిన తీరు దుమారాన్ని రేపుతుంది. ఉర్దూభాష కేవలం ముస్లిం సోదరులకు మాత్రమే అంకితం అనేవిధంగా కాకుండా విశ్వమానవాళికి సరి సమానంగా అందరికీ ఉపయుక్తం గా ఉన్న ఉర్దూ భాష అని గ్రంథాలు చెబుతున్నాయి.. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం అనంతరం కూడా ఉర్దూ భాషకు సముచిత స్థానం లభించింది.



అలాంటి ఉర్దూ భాష పట్ల ఉర్దూ పత్రికల విలేకరుల పట్ల ఒకరు ఆ పత్రితో మాకేంటి పని,ఉర్దూతో మాకు అక్కర్లేదు.. అనే విధంగా వ్యవహరిస్తూ. వివక్ష గురి చేస్తున్న వైనం ఖమ్మం జిల్లా కేంద్రంలో ప్రస్పుటమవు తోంది. ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేట్ కేంద్ర సిలబస్ చెందిన పాఠశాలలో ఒక ఉర్దూ జర్నలిస్టు తన పిల్లలను అక్కడ విద్యనభ్యసింప చేయిస్తున్నారు. ఈవిషయంలో వారు అడిగిన పిల్లల ఫీజులను వారి స్కూల్ నిభందనలకను గుణంగానే చెల్లిస్తూవస్తున్నారు...కాగా జర్నలిస్టుల సంక్షేమపరంగా గత ప్రభుత్వాలు ఇచ్చిన జీవోల

మిగతా 7లో..

# నిరుపయోగంగా ఉన్న మంచి నీటి ట్యాంకు

## పట్టించుకోని అధికారులు

పెనుబల్లి, మార్చ్ 18(జనం సాక్షి ) ప్రజల దాహర్తి తీర్చే మిషన్ భగీరద వాటర్ ట్యాంక్ పని చేయక నిరూపయోగంగా ఉన్నా అధికారులు పట్టించుకోవడంలేదని సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు ఆరోపిస్తున్నారు, పెనుబల్లి మండలంకొత్త లంకపల్లి గ్రామంలో హైవే రోడ్డు నిర్మాణంలో భాగంగామంచి నీటి ట్యాంక్ పైపు లైను పాడాపోయి గ్రామ ప్రజలు త్రాగు నీటికి ఇబ్బందులు పడుతున్నా సంబందిత అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు వస్తున్నాయి, సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు ట్యాంక్ పైపు లైను పనులు చేపట్టలేదని, ప్రజలు నీటి కోసం చాలా ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చాలాసార్లు ఆర్డబ్ల్యూఎస్, గ్రిడ్, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇదిగో చేస్తాం అదిగో చేస్తాం అని చెబుతూ కాలం వెళ్ళబుచ్చారాని ఆరోపించారు, ప్రజలు నీటి కోసం అవస్థలు పడుతున్నా అధికారులు నిమ్మ కు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని గాయం తిరుపతిరావు ఆరోపించారు, మంచినీరు లేక ప్రజల అవస్థలు పడుతున్నా పట్టించుకోని అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు,ఈ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వెంటనే అధికారులు నిర్మాణ పనులు చేపట్టి సమస్యలు పరిష్కరించాలని అన్నారు.



# బాధితులకు అండగా ఉంటూ

## ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు

**జిల్లా ఎస్పీ చందనా దీప్తి**



**నల్గొండటౌన్, మార్చి 18(జనంసాక్షి)** జిల్లా పోలీస్ కార్యాలయం లో గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ సమస్యల పై వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి సమస్యల తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరిం చడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా కల్పించారు. అలాగే చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ, శాంతిభద్రతల పరిస్థితులకు భంగం కలిగించేవారి పట్ల, మహిళలకూ వ్యతిరేకంగా జరిగే నేరాల పట్ల కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.

## ఘనంగా సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ ఆత్మీయ సమ్మేళనం



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
జిల్లా కేంద్రంలోని 5వ వార్డు శాంతినగర్ బేతెస్థ మినిస్ట్రీస్ క్యాంపస్ నందు సోమవారం సూర్యాపేట పట్టణ, నియోజకవర్గ పాస్టర్ ఫెలోషిప్, జిల్లా పాస్టర్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశం ఆ సంఘ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగికులుగా బాపట్లకు చెందిన పాస్టర్ సి.హెచ్.డేవిడ్ ఏసు క్రీస్తు యొక్క గొప్పదనం, ప్రేమ, క్షమాపణలను వివరించారు. అనంతరం సంఘ జిల్లా అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్, కరుణశ్రీ దంపతులకు ఆశీర్వచనాలు అందజేసి, ఘనంగా సత్కరించారు.సూర్యాపేట పట్టణ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రేవ.ఇంజమూరి గాబ్రియేల్ ప్రత్యేక ప్రార్థనలు చేశారుఈ కార్యక్రమములో రెవ.డాక్టర్ జాన్ మార్క్, రెవ డాక్టర్ అజర్య,డేవిడ్ నాయక్, పాస్టర్ ఇరుగు సంసోన్, డేవిడ్ బొందుగుల హైదరాబాద్, డాక్టర్ జి.శాంతయ్య, బి.ప్రశాంత్, డి.లాకు నాయక్, నియోజకవర్గ అధ్యక్షులు జలగం జెమ్స్, జోయల్, చివ్వేంల అధ్యక్షులు గుగులోత్ బాలాజీ నాయక్, రెవ.మార్క్, బాబురావు,రూరల్ అధ్యక్షులు ఎల్క ప్రభాకర్, బొక్క ఏలీయా రాజు, ఎర్పుల క్రిస్టోఫర్, బి.జాన్ పాల్, శాంసన్, శాగ జాకబ్ తదితరులు పాల్గొన్నారు.

## చండూరు లో గగన్ ఆసుపత్రిలో మోకాలు చిప్ప మార్పిడి చికిత్స డాక్టర్ టీ.మల్లికార్జున్

నల్గొండ, మార్చి 18 (జనంసాక్షి)
నల్లగొండ జిల్లా చండూరు మండలంలోని గ్రామీణ ప్రాంతాల వారి వైద్య సేవల కోసం ఏర్పాటు చేసిన గగన్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో మోకాలు నొప్పులతో బాధ పడుతున్న మహిళకు మోకాలు మార్పిడి ఆపరేషన్ చేశారు. ఈ ఆపరేషన్ అర్థోపెడిక్ డాక్టర్ టి.మల్లికార్జున,అర్థోపెడిక్ డాక్టర్ ఉమా మహేశ్వర్,అర్థోపెడిక్ డాక్టర్ నవీన్ చేశారు. డాక్టర్ మల్లికార్జున్ మాట్లాడుతూ ఇక నుండి గ్రామీణ ప్రాంతాల వారు సుదూర ప్రాంతాలకు వెళ్లి మోకాలు మార్పిడి చికిత్సలు చేసుకోకుండా దగ్గర్లో ఉన్న గగన్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో అతి తక్కువ ఖర్చుతో చేస్తామని మోకాళ్ళ నొప్పుల బాధలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు ఈ ఆపరేషన్ విజయవంతం అయిందని చండూరు పట్టణ ప్రజలు హాస్పిటల్ నిర్వాకులను అభినందించారు.అలాగే ఆసుపత్రిలో అనేక రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.






## మాదిగలకు ముడు ఎంపీ సీట్లు కేటాయించాలి

### ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పల్లెటి లక్ష్మణ్..

పాలక వీడు (జనంసాక్షి):
వచ్చే పార్లమెంటు ఎన్నికలలో మాదిగలకు మూడు పార్లమెంటు సీట్లు కేటాయించాలని,ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షులు పల్లెటి లక్ష్మణ్ మాదిగ అన్నారు.ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశాల మేరకు హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి పెద్దపంగా కాటమయ్య మాదిగ, పాలకీడు మండల అధ్యక్షులు అమరార్పు జీవరత్నం అధ్యక్షతన పాలకీడు మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ వచ్చే పార్లమెంటు ఎలక్షన్లో మాదిగలకు మూడు ఎంపీ సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.మేడి పాపయ్య నాయకత్వాన్ని గ్రామ గ్రామాలలో బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు, మాదిగలు విద్య ఉద్యోగ రాజకీయ ఆర్థిక రంగాలలో అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు.ఈ రాష్ట్రంలో మాదిగల జనాభా 70 లక్షలు ఉన్నప్పటికీ రాజకీయంగా వారి యొక్క ఎదుగుదలను విస్మరిస్తున్న ప్రభుత్వాలను ఓటు ద్వారా బుద్ధి చెప్తామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు నన్నె పంగు సైదులు, జిల్లా ప్రధాన కార్యదర్శి గుడపురి ఉపేందర్ మాదిగ,నేరేడుచర్ల మండల అధ్యక్షులు చిలకబాబు మాదిగ, టౌన్ అధ్యక్షులు ఇంజమూరి శ్రీకాంత్ మాదిగ, బోర్ బోతుల రవీందర్, అమరారపు ఇశ్రాయేలు,రమేష్, జేమ్స్, అఖిల్, ప్రవీణ్, విజయ్,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## ఏబీసీ డబ్ల్యు ఓ కృష్ణవేణి మేడమ్‌ను సస్పెండ్ చేయాలి

### ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య

### ఏజెన్సీ గోపాల్ రెడ్డి పై తక్షణమే క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్

నల్గొండటౌన్, మార్చి 18(జనంసాక్షి):
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ బిసి బాలికల కళాశాల హాస్టల్ కమిటీ సమావేశంలో.ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో వెనుకబడిన తరగతుల సంక్షేమ హాస్టల్ వర్కర్ల విషయం లో జరిగిన అవీనితి అక్రమాల పై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.నిరుపేధ కుటుంబాల కు సాయం చేయాల్సిన బిసి వసతి గృహం నల్లగొండ జిల్లా అధికారులు, స్వయంగా ఏబీసీ డబ్ల్యు ఓ కృష్ణ వేణి మేడమ్ పార్ట్ టైం వర్కర్లు కాడా కూడా డబ్బులు తీసుకుని బిసి హాస్టల్ లో దందా చేసిన ఏ బి సి డబ్ల్యూ ఓ నల్లగొండ దగ్గర నుంచి ఆ డబ్బులు తిరిగి వారి ఇచ్చే విధంగా చేయాలని అన్నారు. నల్లగొండ జిల్లాలో బిసి సంక్షేమ హాస్టల్ లో వర్కర్ల సమస్య విపరీతంగా వుందని హాస్టల్ లో విద్యార్థుల సంఖ్య వున్నా దగ్గర వర్కర్లు అవసరం ఉందని చాలా సార్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళడం జరిగింది. నిరుపేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం గ్రామీణ ప్రాంతాల్లో నుంచి బిసి సంక్షేమ హాస్టల్ లో చేరిన విద్యార్థినీ విద్యార్థుల చదువులు ముందు కు పోతావాలని హాస్టల్ లో చేరిన విద్యార్థినీ విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయకుండా నల్లగొండ జిల్లా వ్యాప్తంగా బిసి సంక్షేమ శాఖ లో నల్లగొండ జిల్లా లో వర్కర్ల విషయంలో జరిగిన అవీనితి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ ఏ బి సి డబ్ల్యూ కృష్ణ వేణి మేడమ్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని నిరుపేద కుటుంబాల దగ్గర లక్షలు రూపాయలు వసూలు చేసిన ఏ బి సి డబ్ల్యూఓ కృష్ణ వేణి మేడమ్ ను తక్షణమే సస్పెండ్ చేసి జరిగిన అవినీతి అక్రమాల పై సమగ్ర విచారణ జరిపి చేతులు మారినా లక్షల రూపాయలు ప్రభుత్వానికి రికవరీ చేసేవిధంగా జిల్లా కలెక్టర్ స్పందించి తక్షణమే ఈ మధ్య కాలంలో లో 62మందిని నూతన వర్కర్లు గా నియమించి ఒక్కోక్క నిరుపేద కుటుంబాల వర్కర్ల దగ్గర కృష్ణ వేణి మేడమ్ 50000 వేల రూపాయలు ఏజెన్సీ గోపాల్ రెడ్డి 5000రూపాయాలు తీసుకుని బిసి సంక్షేమ హాస్టల్ లో వర్కర్ల విషయంలో చాలా గొల్ మాల్ జరిగింది .తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా బిసి సంక్షేమ హాస్టల్ లో ఏబీసీడబ్ల్యూ ఓ కృష్ణ వేణి మేడమ్ జిల్లా కలెక్టర్ ఆదేశాలు ,బిసి సంక్షేమ హాస్టల్ రాష్ట్ర కార్యాలయం స్పందించి నల్గొండ జిల్లా ఏ బి సి డబ్ల్యూఓలో కృష్ణ వేణి మేడమ్ ,వేణు సేక్షన్ ఆఫిసర్ ఇద్దరు కలిసి లక్షల రూపాయలు సమ స్కాం చేసిన వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జరిగిన అవీనితి అక్రమాల పై పూర్తి స్థాయిలో విచారణ జరిపి చేతులు మారినా డబ్బులు ప్రభుత్వానికి రికవరీ చేయాలని లేని పక్షంలో ఎస్ ఎఫ్ ఐ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ గల్స్ కమిటీ సభ్యురాలు స్పందన,అంజలి, బిందు హేమ స్వప్న,లలిత,కవిత మమతా, కావేరి,నందిని తదితరులు పాల్గొన్నారు.




## చిరు ధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యం..

నేరేడుచర్ల (జనంసాక్షి):
చిరుధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని అంగన్వాడి టీచర్ ఎన్. విజయ అన్నారు.పోషణ పక్షంలో భాగంగా నేరేడుచర్ల మండలం, నరసయ్య గూడెం అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలు,బాలింతలకు చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి ఆమె అవగాహన కలిగించారు. ఈ నెల 09 నుంచి 23 వరకు పోషణపై అవగాహన కార్యక్రమాలు జరుగుతాయని, ప్రతి ఒక్కరూ చిరు ధాన్యాలు, పప్పులు, పండ్లు కూరగాయలు,వేరు వేరుగా తీసుకోవాలని కోరారు. ప్రతి ఇంటిలో ఆకు కూరలు, పండ్ల మొక్కలు పెంచుకోవాలన్నారు. చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా సమాధానం,ఆశా వర్కర్ యు. రమణ, గర్భవతులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో



మునుగోడు మార్చి18(జనంసాక్షి):
మండలంలోని నూతనంగా ఏర్పాటు కానున్న పోలింగ్ కేంద్రాలను సోమవారం చండూరు ఆర్డీవో డి.సుబ్రహ్మణ్యం పరిశీలించారు.రానున్న పార్లమెంట్ ఎన్నికలతరుణంలో బీరెల్లిగూడెం, కాషవారిగూడెం, రామకృష్ణాపురం పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని సౌకర్యాలతో విధులు నిర్వహించాలంటూ మండల అధికారులకు సూచన చేశారు.ఆయన వెంట మునుగోడు మండల తహసిల్దార్ నరేందర్,ఆర్ఐ ఎస్.నాగరాజు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రతకు భరోసాగా పోలీసుల కవాతు



చిలుకూరు,మార్చి18(జనం సాక్షి):
పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలకు మేమున్నామని భరోసా ఇచ్చేందుకు సోమవారం మండల కేంద్రంలో కోదాడ రూరల్ సి.ఐ రజిత రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలు ఎవరు కూడా ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛాయుత వాతావరణం లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఓటర్లందరికి రక్షణగా తామున్నామని ధైర్యం చెప్పేందుకే ఈ కవాతు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఎలాంటి చట్ట విరుద్ధమైన కార్యకలాపాలు తమ దృష్టికి వచ్చినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు ఎస్.ఐ సురభి రాంబాబు, కేంద్ర బలగాలు,పోలీస్ సిబ్బంది, తదితరులు ,పాల్గొన్నారు.



## రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కవాతు..

బూర్గంపహాడ్ మార్చి 18 (జనంసాక్షి) :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక సాకేతపురిలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ భద్రాచలం శాఖ వార్షికోత్సవంలో భాగంగా పద సంచలన్ (రూట్ మార్చ్) నిర్వహించారు. 200 మందికి పైగా గణవేష్ దారి (యూనిఫామ్ )స్వయం సేవకులు పాల్గొన్నారు. ఈ సంచలన్ సాకేతపురి ఆంజనేయ స్వామి ఆలయం దగ్గర ప్రారంభమై గ్రామ పంచాయితీ ఆఫీస్ రోడ్డు, ఈస్ట్ గేట్ మీదుగా శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయం వద్ద పూర్తి అయింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్ ఎస్ ఎస్ సహ వ్యవస్థాపకులు ప్రముక్ ప్రచారక్ గంటా తిరుమల పాల్గొని మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రపంచంలో అత్యంత ప్రాచీనమైన సంస్కృతి నాగరికతలు కలిగిన అపార ధన సంపదలు కలిగిన భారతదేశం, గత వెయ్యి సంవత్సరాలుగా విదేశీ విధర్మీయుల దండయాత్రల వల్ల వికలమై, విచ్ఛిన్నమై బానిసత్వానికి గురైందన్నారు. దీని ఫలితంగా దేశం ముందు ఉన్న దీర్ఘకాలిక సమస్యలు ఒకప్పుడు పరిష్కారమే లేదనే సమస్యలు 370 ఆర్టికల్ (అధికరణ) రద్దు, అయోధ్య శ్రీ రామ మందిర నిర్మాణం వంటి చర్యలను మనం చూసామని, ప్రపంచం ఈరోజు మన మాట వినడానికి సిద్ధపడుతున్నదని, గౌరవిస్తున్నది కనుక మన సమాజాన్ని మన గ్రామాలను పీడిస్తున్న సమస్యలకు పరిష్కారం, సంఘ శాఖ నడవడమే, కనుక ప్రతి గ్రామంలో ఆర్ ఎస్ ఎస్ శాఖని విస్తరించాలని, సాధారణ హిందువు స్వాభిమానం దేశభక్తి కలిగిన హిందువుగా సమాజం శక్తివంతం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యవాహ చేపూరి రామచంద్ర రావు అధ్యక్షత వహించారు. నాగభూషణ శాస్త్రి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవాహ పార్థసారథి, సహకార్యవాహ శ్రీరాం, సుబ్రహ్మణ్యం, వై వెంకటేశ్వర్లు, అశోక్ రెడ్డి బసోజి వెంకటేశ్వర్లు, గుడికందుల శ్రీనివాస్, ఆవుల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులు,పిల్లలకు పోషకాహారం అందించాలి

మునుగోడు మార్చి18(జనంసాక్షి):

గర్భిణులు,బాలింతలు,పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి బలవర్ధకమైన పౌష్టికాహారం అందించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ కె.సరస్వతిఅన్నారు.సోమవారం మండలంలోని కొరటికల్ గ్రామంలో అంగడివాడి కేంద్రాలలో షణ పక్షాద కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ గర్భిణులు,బాలింతలు,శిశువుల ఆరోగ్యం కోసం తీసుకోవలసిన సమతుల్య పౌష్టికాహారం పాలు,గుడ్లు, చిరుధాన్యాల ఆవశ్యకత పై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు నాగలక్ష్మి,ఎస్ సుజాత,ఏ.యాదమ్మ అంగన్వాడి సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తేజావత్ బిల్లయ్య కు శుభాకాంక్షలు రమావత్ శ్రీను నాయక్

మర్రిగూడ, మార్చి 18, జనంసాక్షి:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సహకార ఫైనాన్స్ డెవలప్మెంట్ చైర్మన్ గా తేజావత్ బెల్లయ్య నాయక్ ను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఆదివాసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమావత్ శీను నాయక్, ఈ సందర్భంగా సోమవారం నాడు గాంధీ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసినన్నానించడం జరిగింది. పార్టీ పటిష్టత కోసం నిరంతరం పనిచేస్తున్న బెల్లయ్య నాయక్ కు గిరిజన అభివృద్ధి సంస్థ చైర్మన్గా నియమించడం సంతోషంగా ఉంద న్నారు. ఈ సందర్భంగా శ్రీను నాయక్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి గారికి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క గారికి అదేవిధంగా మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కార్మికులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలి

హుజూర్ నగర్ , మార్చి 18 (జనంసాక్షి):



రాష్ట్రవ్యాప్తంగా సివిల్ సప్లై హమాలీలుగా పనిచేస్తున్న కార్మికులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ అన్నారు. సోమవారం హుజూర్ నగర్ మార్కెట్ యార్డ్ సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ కరోనా కష్టకాలం కూడా పౌరసరఫరాల శాఖ ఆదేశాలకు అనుగుణంగా హమాలీ కార్మికుల తమ ప్రాణాలు పణంగా పెట్టి నిత్యవసర సరుకులు సరఫరా చేశారని, వారిని నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగస్తులతో పాటు సమాన వేతనం ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా ఏఐటీయూసీ డిమాండ్ చేస్తుంది. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నందున రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి సివిల్ సప్లై కార్మికులను ఫోర్త్ క్లాస్ ఉద్యోగస్తులుగా పరిగణించి అసెంబ్లీలో జీవో తీర్మానం చేసేలా కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన 6 గ్యారంటీలను అర్హులైనటువంటి ప్రతి పేద, మధ్యతరగతి కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, పించను పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క అర్హులకు ఇవ్వాలని నిజమైన లబ్ధిదారులకు ఇచ్చినప్పుడు ప్రజలకు ప్రభుత్వం మీద నమ్మకం ఏర్పడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దమేస్త్రి భానోత్ సైదులు, చిన్న మేస్త్రి పండగ వెంకన్న, పానుగోతు గోపి, బెల్లంకొండ రామ్మూర్తి, జెట్టి వెంకన్న, వెంకటాద్రి, జక్కుల మల్లయ్య, కోటేశ్వరావు, చక్రాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిది

పొనుగోటి అంజన్ రావు

నాంపల్లి మార్చి 18 (జనం సాక్షి ) బాలల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు పొనుగోటి అంజన్ రావు అన్నారు. నాంపల్లి మండల కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను సోమవారం సందర్శించి పాఠశాల విద్యార్థులతో మాట్లాడారు. బాలల హక్కులను కాపాడే బాధ్యత కేవలం కమిషన్ పైనే కాకుండా ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు. ఆపదలో ఉన్న చిన్నారులను కాపాడేందుకు జిల్లా చైల్డ్ లైన్ పనిచేస్తుందని, 1098 కి ఫోన్ చేయడం ద్వారా సత్వర న్యాయం అందుతుందన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో పెరిగిన పిల్లలకు ఆలోచన శక్తి పెరుగుతుందని అన్నారు. పిల్లలు ఎలాంటి దుష్ప్రభావాలకు అలవాటు పడకుండా తల్లిదండ్రులు మరియు సంరక్షకులు చూడాలని సూచించారు. బాలలందరికి జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, భాగస్వామ్యపు హక్కులు ఉంటాయని తెలిపారు. విద్యార్థులందరూ స్వేచ్ఛాయుత వాతావరణంలో బాగా చదివి, ఉన్నత లక్ష్యాలతో భావిభారత పౌరులుగా ఎదగాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో ఎన్సీఈఆర్టీ సభ్యులు డాక్టర్ సయ్యద్ మతిన్ అహ్మద్, మండల విద్యాధికారి గురువారావు, జిల్లా బాలల హక్కుల కమిషన్ సభ్యులు ఈద భాస్కర్, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్లు సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపాల్ బంధనాదం సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## దాతృత్వం చాటుకున్న ధనసరి నళిని

### - 5 వేల రూపాయల ఆర్థిక సాయం



బూర్గంపహాడ్ మార్చి 18 (జనంసాక్షి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోరంపల్లి బంజర గ్రామానికి చెందిన బిల్లా రాంబాబు ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న ధనసరి నళిని ఆ బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. కుటుంబ కలహాలతో బిల్లా రాంబాబు ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. రాంబాబు వృత్తిరీత్యా ఆటో డ్రైవర్ (35) భార్య (32) వీరికి ఇద్దరు ఆడపిల్లలు వున్నారు. పెద్ద పాప షరిస్మ 9వ తరగతి, రెండవ పాప హరిణి 6వ తరగతి. చిన్న కుటుంబం చింతలేని కుటుంబం అయినప్పటికీ విధి ఈ కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసింది. ఈ క్రమంలో ధనసరి నళిని ఆడపిల్లల భవిష్యత్తు దృష్ట్యా 5వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఆ చిన్నారులకు అందించి ఆ కుటుంబాన్ని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బొజ్జ ప్రసాద్, పొందు ముత్తయ్య, పొందు చిట్టిబాబు, బర్ల సాగర్, ప్రశాంత్, నవీన్ తదితరులు పాల్గొని, ఆ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

హుజూర్ నగర్ , మార్చి 18 (జనంసాక్షి):



మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లింగగిరి వైద్యాధికారి డాక్టర్ పుష్పలత ఆధ్వర్యంలో వేపల సింగారంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. సోమవారం ఈ సందర్భంగా డాక్టర్ పుష్పలత మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇంటి నీటి తొట్లను ప్రతి శుక్రవారం తప్పనిసరిగా ఆరబెట్టి వాడుకోవాలని, ఇంటి చుట్టుపక్కల పగిలిన కుండలు , జాడీలు, కూలర్లు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ ఉన్నట్లయితే చికెన్ గున్యా, డెంగ్యూ వంటి వ్యాధులు దోమల ద్వారా వ్యాప్తి చెందుతాయని తెలియజేశారు. వేసవి కాలంలో ప్రతి ఒక్కరూ ఉదయం 11 గంటల వరకు తమ పనులను ముగించుకొని ఇండ్లలో ఉండాలని సూచించారు. ఒకవేళ ఎండలో బయటకు వెళ్ళవలసి వస్తే తెల్లని టోపీలు, తువాల నెత్తిపై ధరించి వెళ్లాలని, ఎక్కువ నీటిని త్రాగాలని సూచించారు. వేపల సింగారం గ్రామంలో 32 రక్త నమూనాలను సేకరించి సూర్యాపేటలోని టీ హబ్ కు పంపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కళ్యాణి, విలేజ్ సెక్రెటరీ గిరిజా కుమారి, ఆరోగ్య సిబ్బంది సావిత్రి, ల్యాబ్ టెక్నీషియన్ రమేష్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలన్న అజయ్య చారి

నాంపల్లి మార్చి 18( జనం సాక్షి)

డిండి ఎత్తిపోతల,నక్కలగండి ద్వారా నీరు అందించే దిశగా కిష్టారాయినిపల్లి, చర్లగూడెం ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తిచేసి మునుగోడు,దేవరకొండ నియోజకవర్గాల ప్రజలకు సాగునీరు, త్రాగునీరు అందించాలని, నాంపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాగిపాని అంజాచారికోరారు.సోమవారం నాంపల్లి మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయము నందు డిప్యూటీ తహశీల్దార్ ఇసాక్ కు నాంపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం వారి రాజకీయ లబ్ధి కొరకు ఉత్తర



తెలంగాణ ప్రాంతాన్ని మాత్రమే అభివృద్ధి చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అన్ని అనుమతులు పొందిన డిండి ఎత్తిపోతల, నక్కలగండి ప్రాజెక్టును పూర్తి చేయకుండా, చిత్తశుద్ధి లేకుండా కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసి ప్రజలకు నిరుపయోగంగా మార్చారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని ఆయన ఆరోపించారు. వర్షాలు లేక బోరు బావులు ఎండిపోయి రైతులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రైతులు సాగు చేస్తున్న వరి పంటలు వేరుశనగ, పుచ్చకాయ, మొక్కజొన్న పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు, పశుగ్రాసం లేక త్రాగడానికి నీరు లేక ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్,సహాయ కార్యదర్శులు ఈరుపాక వెంకటయ్య,నేతాళ్ళరాజు, మండల కార్యవర్గ సభ్యులు కోరే సత్తయ్య దండిగా వెంకటయ్య, బుషిపాక యాదయ్య, లక్ష్మయ్య ఇద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పాసిస్ట్ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా మహిళలు పోరాడాలి

## పి ఓ డబ్ల్యు రాష్ట్ర కోశాధికారి టీ ఝాన్సీ లక్ష్మి పిలుపు

**ఖమ్మం బ్యూరో,మార్చి18(జనంసాక్షి):**
దేశంలో మునుపె న్నాడు లేని విధంగా బిజెపి కేంద్ర ప్రభుత్వ పాలనలో పాసిస్ట్ మతోన్మాద విధానాలు పెరిగిపోయి అమాయక ప్రజలు బల వుతున్నారని, మహిళలు చైతన్యతంగా పోరాడాలని ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు )రాష్ట్ర కోశాధికారి టీ ఝాన్సీ లక్ష్మీ పిలుపునిచ్చారు. సోమవారం తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సభను శ్రామిక మహిళలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పనులు నిర్వహిస్తున్న పని ప్రదేశంలో సభను నిర్వహించారు. టీ ఝాన్సీ లక్ష్మి ముఖ్య వక్తగా హాజరై ప్రసంగిస్తూ,మోడీ 2016 సంవత్సరం నుండి "బేటీ బచావో, బేటీ పడావో" నినాదం చేపట్టారన్నారు. నిర్బర భారత్, వికసిత భారత్, అచ్చేదిన్ లాంటి నినాదాలు చూస్తే చాలా అద్భుతంగా అనిపిస్తాయన్నారు. కానీ విద్య, ఉపాధి, వేతనాలలో ఇలా అడుగడుగునా అన్నింటిలో స్త్రీలు వివక్ష నెదుర్కుంటూనే ఉన్నారన్నారు. మహిళా సంక్షేమం కోసం చట్టాలు ఎన్ని చేసినా దేశంలో రాష్ట్రంలో మహిళలు దాడులకూ, హత్యలకూ బలవుతూనే వున్నారన్నారు . భారతదేశ మహిళల్లో 70 శాతం మంది ఏదో ఒక హింసకు గురవుతున్నారని ఒక సర్వే తేల్చి చెప్పిందన్నారు . ప్రపంచంలో అత్యధికంగా బాల్య వివాహాలు జరుగుతున్న దేశాలలో మన దేశం మూడో స్థానంలో ఉందన్నారు . అంతేకాదు ప్రపంచ ఆహార ఉత్పత్తిలో మహిళలు 50% నుండి 80% వరకు భాగస్వాములవుతున్నారు. కానీ వీరు 10% కంటే తక్కువ భూమి కలిగి ఉన్నారన్నారు .2023 యుఎన్ ప్రకారం 70% మందిగా ఉన్న మహిళల్లో 40% మంది పేద కుటుంబాలకు చెందిన వారేనన్నారు . పౌష్టికాహార లోపంతో వున్న ప్రతి ముగ్గురిలో ఒకరు భారతీయులే నన్నారు . ఆకలితో అలమటించే అన్నార్తుల జాబితాలో మనదేశం 111వ స్థానం దక్కించుకుంది. గత రెండు సంవత్సరాల కాలంలో ఒక్క శాతంగా ఉన్న బడాబాబుల ఆదాయం 30% పెరిగిందన్నారు . పేదల, శ్రమజీవుల ఆదాయం మాత్రం ఒక్క శాతానికి పడిపోయిందన్నారు . ఇది కాకులను కొట్టి గద్దలకు పెట్టిన చందంగా ఉందన్నారు . బీజేపీ ప్రభుత్వ హయాంలో అన్ని రకాల ధరలు ఎప్పుడూ లేనంతగా 30% నుండి 50%కు పెరిగాయన్నారు .దేశంలో మహిళలు, వివిధ వర్గాల, వృత్తుల ప్రజలు సమస్యల సుడిగుండంలో ఉంటే వికసిత భారత్, అచ్చేదిన్ అంటున్నారన్నారు . మోడీ, పేదరికం, కరువుకు గురయ్యే ప్రజలు కేవలం 5% మాత్రమే పేదరికంలో ఉన్నారని ఆయన పాలనకు కితాబిచ్చుకుంటున్నా రన్నారు. బీజేపీ అనుసరిస్తున్న అప్రజాస్వామిక, కార్పోరేట్ శక్తులకు కొమ్ముగాస్తున్న విధానాలను గురించి ప్రజానీకం ఆలోచించకుండా, ప్రశ్నించ కుండా అయోధ్య రామాలయాన్ని ఉపయోగించు కుంటున్నాడన్నారు. చిత్తం శివుడి మీద భక్తి చెప్పుల మీదన్న చందంగా ఉందన్నారు. బాలరాముడి ప్రాణ ప్రతిష్టపై నిష్టకంటే మోడీ మళ్ళీ అధిష్టాన ప్రతిష్టే, అధికార పీఠమెక్కే ప్రయత్నమే అయోధ్య ఆంతర్యంఅని అన్నారు. అన్నదమ్ముల్లా కలిసుండే ప్రజల్లో కలహాలు సృష్టిస్తోంది బీజేపీ ప్రభుత్వమన్నారు. మతం అనే మత్తు మందు వ్యాప్తి చేసి దేశ ప్రజానీకాన్ని మాయ చేస్తున్నారన్నారు. యువతరం మెదళ్ళలో విషబీజాలు నాటు తున్నారనారు. రామరాజ్యమంటూ హిందువులను రెచ్చగొడుతున్నారన్నారు. మనుధర్మ రాజ్యాంగాన్ని తేవటానికి సర్వ ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ప్రశ్నించే గొంతులను నొక్కి వేస్తున్నారన్నారు. దేశ ద్రోహులంటూ జైళ్ళల్లో నిర్బందిస్తున్నారనారు. ప్రభుత్వం మేధావులపై, జర్నలిస్టులపై దాడులకు పూనుకున్న ఘటనలు ఎక్కువవుతున్నాయనారు. మహిళా రచయితలపై, ప్రజాస్వామికవాదులపై, సామాజిక కార్యకర్తలపై ఆర్ఎస్ఎస్ అనుచరగణం ట్రోలింగ్ చేస్తున్నారనారు.గత సంవత్సరం రైతాంగం చేసిన ఉద్యమానికి తలొగ్గిన మోడీ మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తానని మాట తప్పాడన్నారు. దీనితో రైతాంగం మలిదశ ఉద్యమానికి సిద్దమయిందన్నారు. ప్రగతిశీల మహిళా సంఘం (పిఒడబ్ల్యు )పాలేరు డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి సరోజిని ప్రసంగిస్తూ, మోడీ మొండి వైఖరి అవలంబిస్తూ, దేశానికి అన్నం పెట్టే అన్నదాతలపై లాఠీ, తూటాలను ప్రయోగిస్తున్నార నారు. రామరాజ్యమంటే ఇదేనానీ,రైతులేనిదే రాజ్యం లేదన్నారన్నారు . మోడీ రోటీ– బాటీ తినాలంటే అంబానీ, ఆదానీ కరెన్సీతో కడుపునిండదన్నారు. ఊరూరా మీరు పంపిణీ చేసే అక్షింతలు రైతన్నల కష్టార్జితమేనన్నారు.బీజేపీ ప్రభుత్వం రాముడి పేరుతో రాజకీయ కుయుక్తులతో లబ్దిపొందాలని చూస్తున్న విధానాన్ని ప్రజలందరూ గమనించా లన్నారు. మతోన్మాదంతో ప్రజలను విభజించి, పాలించే దర్మార్గపు నీతిని ఎండగట్టాలన్నారు . మోడీ ప్రభుత్వమనుసరించే మతోన్మాద, ఫాసిస్టు చర్యలకు వ్యతిరేకంగా పోరాడుదామన్నారు . మన హక్కులనూ, లౌకిక ప్రజాస్వామ్యాన్నీ కాపాడుకొందామని ఆమె అన్నారు. ఈ సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పాలేరు డివిజన్ నాయకులు తిమ్మిడి హనుమంతరావు, పార్టీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు, మండల నాయకులు ఎన్నబోయిన శ్రీనివాసరావు, అంగిరేకుల పిచ్చయ్య, గుజ్జ ఉమ, గుజ్జ వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.






## భగత్ సింగ్ 93వ వర్ధంతి సభల పోస్టర్ ఆవిష్కరణ..

ఖమ్మం అర్బన్, మార్చ్ 18(జనం సాక్షి )
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా పరిపాలించిన బిజెపి ప్రభుత్వం నేడు మరొకసారి అవకాశం ఇవ్వమని మోడీ అడుగుతున్న నేపథ్యంలో వారు యువతకు, విద్యార్థికి ఇచ్చిన హామీలు అమలులో వివరిస్తూ ఓట్లు అభ్యర్థించాలన్నారు. తెలంగాణ, ఆంధ్ర విభజన హామీల అమలులో భాగంగా ఐఐఎం, ఐఐటీలను, కేంద్రీయ విద్యాలయాలను ఏర్పాటు ఎందుకు చేయలేదు? సమాధానం చెప్పాలన్నారు. నిరుద్యోగ యువతకు రెండు కోట్ల ఉద్యోగాల హామీ ఎంతవరకు అమలు చేశారో యువతకు వివరించాలన్నారు. విదేశాల్లో దాగివున్న నల్లధనాన్ని దేశానికి తీసుకువచ్చి ప్రతి ఒక్కరి బ్యాంక్ అకౌంట్లో డబ్బులు వేస్తామన్న హామీ ఎంతమందికి వేశారో చెప్పాలన్నారు. ఇవి ఏమీ చెప్పకుండా విద్యారంగాన్ని విధ్వంసం చేయడం కోసం నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్యా కాషాయీకరణ చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. విద్యాసంస్థలలో ఖాళీగా ఉన్న అధ్యాపక, అద్యాపకేతర పోస్టులను ఎందుకు భర్తీ చేయట్లేదని వారు ప్రశ్నించారు. విశ్వవిద్యాలయాలలో కులం మతం పేరుతో విద్వేషాలు రెచ్చగొడుతూ లబ్ధి పొంది నేడు దేశవ్యాప్తంగా వారు చేసిన అభివృద్ధి పేరుతో కాకుండా అయోధ్య పేరుతో మతం పేరుతో విద్వేష రాజకీయాలు చేసే నరేంద్ర మోడీ కుట్రలను ప్రజలు తిరస్కరించాలన్నారు. దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ లా స్ఫూర్తితో మతోన్మాద బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించడం కోసం మార్చ్ 23న 93వ వర్ధంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా విద్యార్థి, యువతను చైతన్యవంతం చేసే దిశగా సభలు సమావేశాలు నిర్వహించాలని వారు పిలుపునిచ్చాం.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, వి వెంకటేష్, పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి, సహాయ కార్యదర్శులు భారత్, సురేష్, పి డి ఎస్ యు, పి వై ఎల్ జిల్లా నాయకులు వెంకటేష్, సతీష్, కరుణ్, పృధ్వి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## సింగ్ స్ఫూర్తితో నూతన విద్యా విధానం రద్దు చేసేంతవరకు పోరాడుదాం



ఖమ్మం, మార్చి 18,( జనంసాక్షి):
భగత్ సింగ్ ఇచ్చిన ప్రేరణతో బి.జె.పి.మతోన్మాద పాలనకు వ్యతిరేకంగా యువతరం, విద్యార్థిలోకం ఉద్యమించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు ఖమ్మం జిల్లా కార్యదర్శి జి.మస్తాన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, భారతదేశ విముక్తి కోసం, స్వేచ్ఛా స్వాతంత్ర్యం కోసం తమ విలువైన ప్రాణాలను భారత జాతికి అంకితం ఇచ్చారన్నారు. ఉరితాడును ముద్దాడి అమరులయ్యారని గుర్తు చేశారు. భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ ల స్ఫూర్తితో యువత యువజన పోరాటాలు ఉదృతం చేయాలని పిలుపునిచ్చారు. అమెరికా, రష్యా సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. దేశంలో రోజురోజుకీ మతోన్మాదం, ఫాసిజం పెరుగుతుంది అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్య పరిష్కరించడంలో విఫలం అయ్యాయన్నారు. ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేక యువత పెడదారి పడుతున్నారన్నారు. సమానత్వం, సమసమాజకోసం జరుగుతున్న పోరాటంలో యువత కీలక పాత్ర పోషించాలన్నారు. సామ్రాజ్యవాదానికి, పెట్టుబడిదారీ విధానానికి, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా స్వేచ్ఛా, స్వాతంత్ర్యం కోసం దోపిడీ, పీడన లేని నూతన వ్యవస్థ కోసం యువతీ యువకులు తిరుగుబాటుకి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ నెల 15 నుండి 30 వరకు భగత్ సింగ్,రాజు గురు సుఖదేవ్ ల వర్ధంతులను పి.డి.ఎస్.యూ.– పి.వై.ఎల్. ఆధ్వర్యంలో గ్రామగ్రామాన, వాడవాడనా జరపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో PDSU. భాస్కర్ మహేష్ PYL మహేష్ ఉపేందర్ బ్రహ్మయ్య సంపత్ . పాల్గొన్నారు.

## మొదటి రోజు పది పరీక్షలు ప్రశాంతం

చంద్రుగొండ మార్చి 18(జనంసాక్షి ):
పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంత వాతావరణంలో జరిగాయి. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సెయింట్ జోసెఫ్ స్కూల్ లలో 286మంది విద్యార్థిని విద్యార్థులు హాజరవలసి ఉండగా 282 మంది పరీక్షలు రాసినట్లు విద్యాశాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ మదన్ మోహన్ రావు తెలిపారు. పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు.



## బూసరాయి గ్రామంలో ఫారెస్ట్ అధికారులు గోత్తి కోయల నిర్మాణంలో ఉన్న ఇల్లులు కూల్చివేత

**– వలస ఆదివాసులకు అండగా ఉంటాం – ఫారెస్ట్ అధికారులు తీరు మార్చుకోవాలి**

**– సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య**

ఆళ్లపల్లి మార్చి18( జనం సాక్షి)
భూసరాయి గ్రామంలో ఫారెస్ట్ అధికారులు నిర్మాణంలో ఉన్న రెండు ఇల్లులను గత రెండు రోజుల క్రితం కూల్చివేశారు. ఈ సంఘటన మండల కేంద్రానికి అటవీ ప్రాంతంలోని 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామంలో జరిగింది .పెద్ద వెంకటాపురం గ్రామపంచాయతీ పరిధిలోని బూసరాయి గ్రామంలో వలస ఆదివాసుల రెండు ఇల్లులను నిర్మాణంలో ఉన్నా. వాటిని కూల్చివేయడం సరైనది కాదని ఆళ్లపల్లి (వైస్ ఎంపీపీ) సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య అన్నారు. కూల్చివేసిన ఇళ్లను పరిశీలించి. వారికి సిపిఐ పార్టీ అండగా ఉంటుందని ,మనోధైర్యాన్ని కల్పించారు. అటవీ ప్రాంతంలో వలస ఆదివాసులు సుమారు 25 నుండి 30 సంవత్సరాలుగా జీవనం కొనసాగిస్తున్నారని ,వారిని ఇబ్బంది చేయడం ఖండిస్తున్నామన్నారు. గతంలో పోడు భూములు లాక్కున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పేరుతో పక్కా ఇల్లులు ఇస్తున్నామని ఓవైపు అంటున్న ,ఫారెస్ట్ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోమని అన్నారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఐటిడిఎ పీవో, జిల్లా కలెక్టర్ కి తెలియపరిచే వారికి న్యాయం చేపడతామని తెలిపారు .ఇటువంటి విషయం చేసిన ఫారెస్ట్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.



### బిసి గురుకుల పాఠశాలను

## తనిఖీ చేసిన ఆర్సిఓ అంజలి..

మధిర ఆర్సి, మార్చి18 (జనంసాక్షి):



మహాత్మ జ్యోతిబా పూలే బిసి గురుకుల పాఠశాలలో విద్యార్థులకు కనీస వసతులు కల్పించాలని తెలంగాణ గురుకుల పాఠశాల పేరెంట్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ఇంచార్జ్ కోటా లోకేష్, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గొల్లమందల శ్రీనివాసరావు ఆర్సిఓ అంజలి ని కోరారు. సోమవారం కృష్ణాపురం గ్రామంలో మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో తనిఖీ చేయడానికి వచ్చిన ఆర్ సి ఓ అంజలిని కలిసి మెమోరాండం ఇచ్చారు.మధిర మండలం కృష్ణాపురం మహాత్మా జ్యోతి బాపూలే బాలుర వసతిగృహాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మరియు జనరల్ గురుకులాల పెరెంట్స్ అసోషియేసన్ జిల్లా కమిటీ మధిర మండల కమిటీ కలిసి సోమవారం సందర్శించారు. ఆదివారం వసతి గృహంలో జరిగిన విద్యార్థి అస్వస్థత సంఘటన మరియు అక్కడవున్న సమస్యల పై అర్.సి.ఓ అంజలి కి వివరించి సమస్యలు వెంటనే పరిష్కరించాలని , అవసరమైన సదుపాయాలను కల్పిస్తూ, మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికమైన ఆహారాన్ని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అక్కడవున్న ప్రతి సమస్యను సత్వరం పరిష్కార మార్గం చూపాలని కోరారు. అదేవిధంగా సోమవారం నుండి జరుగుతున్న 10 వ తరగతి పరీక్షలను ఏటువంటి ఆందోళన చందకొండ ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలని, మంచి మార్కులు తో ఉత్తీర్ణ సాధించాలని , తల్లితండ్రులకు విద్య నేర్పిన ఉపాధ్యాయులకు చదువుతున్న పాటశాలకు మంచి పేరు తీసుకురావాలని ఈ వసతి గృహంలో చదివే 10వ తరగతి పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించిన మొదటి ముగ్గురికి ట.జి.పి.ఏ తరుపున ప్రోత్సాహ భాహుమతి ప్రధానం చేస్తామని తెలియ జేశారు .ఈ కార్యక్రమం లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంఛార్జి కోట లోకేష్ ,జిల్లా అధ్యక్షులు గోల్లమందల శ్రీనివాస రావు,ప్రధాన కార్యదర్శి పొట్ట పింజర చిట్టిబాబు మధిర మండల కమిటీ ప్రధాన కార్యదర్శి కిరణ్, ఉపాధ్యక్షులు కంభంపాటి రవికుమార్ కనకపుడి రాము, చవటపల్లి రవీంద్ర కుమార్, కనలపుడి సుధాకర్, కనకపుడి సునీల్ మొదలగువారు పాల్గొన్నారు.

### మణుగూరు శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.3.07 లక్షలు!

మణుగూరు, మార్చి 18 (జనంసాక్షి):



మణుగూరు శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయం సోమవారం లెక్కించారు. మహాశివరాత్రి. పర్వదిన సందర్భంగా భక్తులు సమర్పించిన కానుకలు, హుండీల లో వేసిన కానుకలు దేవస్థానం ఆవరణలో లెక్కించా రనీ ఈ ఓ జి.సుదర్శన్ వెల్లడించారు. మూడు రోజుల గా జరిగిన కార్ర్యమానికి టికెట్లు ద్వారా రూ.1,21650, కొబ్బరికాయలు వేలం ద్వారా రూ .21,500, కళ్యాణ కట్నాలు ద్వారా రూ.11,945, హుండీలలో భక్తులు సమర్పించిన కానుకలు రూ 1,29,945, ఆలయ ఆవరణ లో ఏర్పాటు చేసిన దుకాణాల ద్వారా రూ 18,000, కళ్యాణం టికెట్ల ద్వారా 4,464, మొత్తం రూ 3,07,504 లు ఆదాయం సమకూరిందని తెలిపారు. ఈవో , ఇన్స్పెక్టర్ పోరిక బేల్ సింగ్, అర్చకులు రామచంద్రమూర్తి ఆలయ వ్యవస్థాపకులు మల్లీడి లాలయ్య, గ్రామ రైతులు కూచిపూడి బాబు, పర్స సత్యనారాయణ, ఆలయ గుమస్తా శ్రీనివాసరాజు, మహిళలు, తదితరులు లెక్కింపులో పాల్గొన్నారు.

### పక్షవాతము , హార్ట్ ఎటాక్ రావడానికి

## ముఖ్య కారణం హై బీపీ : డాక్టర్ వీరబాబు

మధిర ఆర్సి, మార్చి 18 (జనంసాక్షి):

ఐబీపీ ఉన్నవారికి పక్షవాతం గుండెపోటు లాంటి జబ్బులు వెంటనే వస్తాయని మోటర్ పేట పిహెచ్సి అధికారి డాక్టర్ వీరబాబు అన్నారు. సోమవారం మాటూరు గ్రామంలో 30 సంవత్సరములు దాటిన వారికి మాటూరు పేట పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ హెచ్ వీరబాబు ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది బిపి,షుగర్ పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరుచుగా హెల్త్ చెకప్ లు చేసుకోవాలని బీపీ షుగర్ లాంటి పరీక్షలు తరసుగా చేసుకోవాలని లేకపోతే ఐబీపీ ఉన్నట్లయితే పక్షవాతం గుండెపోటు లాంటి జబ్బులు అకస్మాత్తుగా సంభవిస్తాయన్నారు. హెల్త్ సూపర్వైజర్, నోడల్ అధికారి భాస్కర్ రావు మాట్లాడుతూ 25 నుంచి 45 వయసు ఉన్నవారిలో పక్షవాతము కేసులు పెరుగుతున్నవని, దీనికి ముఖ్యమైన కారణం అధిక రక్తపోటు కారణం అన్నారు.సంవత్సరానికి ఒక్కసారైనా బిపి,షుగర్ పరీక్ష చేయించుకోకపోవడం వలన ఆరోగ్యంలో జరిగే మార్పులు గ్రహించలేమన్నారు తరచుగా బిపి షుగర్ పరీక్షలు చేయించుకోవడం మంచిదన్నారు.వైద్యులు సూచించిన ప్రకారం మందులు వాడకపోవడం కారణం అన్నారు. అధిక బరువు,ఊబకాయం, బేకరీ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్, నూడుల్స్, హెూటల్స్ లో తినే బిర్యాని, కూల్ డ్రింక్స్, శరీరానికి వ్యాయామం లేకపోవడం.తిండి హై క్యాలరీ ఫుడ్ ఎక్కువ, పని తక్కువ లాంటి కారణాలతో శరీర ఆరోగ్యంలో మార్పులు సభవిస్తాయన్నారు.



ఇప్పటికైనా మించిపోయింది ఏమీ లేదు.మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని ప్రతిరోజు పరగడుపున మంచినీరు తాగాలన్నారు.ప్రతిరోజు ఒక గంట సేపు వ్యాయామం, నడక, సైక్లింగ్, స్విమ్మింగ్, చేయాలన్నారు. మీ పిల్లలను ఏదో ఒక గేమ్ లో ట్రైనింగ్ ఇప్పించాలని మీరు మీ పిల్లలు స్విమ్మింగ్ ట్రైనింగ్ తీసుకోవాలని కోరారు.ఇప్పటికైనా మేల్కొనండి. మీ గ్రామంలోని ఆశా కార్యకర్తను సంప్ర దించాలని లేదా మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నందు కానీ, మధిర ప్రభుత్వ హాస్పిటల్ లో ఎన్.సి.డి క్లినిక్ నందు ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు చేయించు కోవాలన్నారు .ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్త సృజనకు కుమారి, కొప్పుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### ప్రశాంతంగా మొదలైన పదో తరగతి పరీక్షలు

దమ్మపేట మార్చి 18 (జనం సాక్షి):

దమ్మపేట మండల కేంద్రంలో 10వ తరగతి పరీక్షలు రాసేందుకు అధికారులు ఐదు కేంద్రాలను ఏర్పాటు చేశారు.మండల0లో పదవ తరగతి పరీక్ష రాసే విద్యార్థులు 771 కాగా వీరిలో అబ్బాయిలు 390 అమ్మాయిలు 381 మందికి పరీక్షలు నిర్వహించారు.పరీక్షా కేంద్రాల్లో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసి పరీక్ష కేంద్రాల్లోకి 10 నిమిషాల ముందే విద్యార్థులు చేరుకునే విధంగా తగు చర్యలు తీసుకొని పరీక్షా సమయంలో విద్యార్థులకు కావలసిన సదుపాయాలను ఏర్పాటు చేసి తొలిరోజు మొదటి పరీక్షను విజయవంతంగా నిర్వహించామని దమ్మపేట మండల విద్యాశాఖ అధికారిని కిసర.లక్ష్మి తెలిపారు.

### చర్ల మేజర్ గ్రామపంచాయతీ

## బహిరంగ వేలం పాటలు



చర్ల ,మార్చి18 (జనంసాక్షి)

చర్ల మేజర్ గ్రామపంచాయతీ బహిరంగ వేలం పాట నిర్వహింపబడుతున్నట్లు,పంచాయతి కార్యదర్శి కృష్ణ ప్రకటన చేశారు.వేలంపాటలో పాల్గొనదలచిన వారు సకాలంలో డిపాజిట్ చేయాలని కోరారు. 2024- 25 వ సంవత్సరానికి గాను మేజర్ గ్రామపంచాయతీ కి సంబంధించిన జంతువద రుసుము వసూలు, షాపింగ్ కాంప్లెక్స్ మార్కెట్ ఆసీలు వసూలు, పశువుల సంత బహిరంగ వేలం పాటలు. ఈనెల 20 బుధవారం నాడు ఉదయం 11 గంటలకు పంచాయతీ మార్కెట్ ఆవరణలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు .ఈ బహిరంగ వేలం పాటలో పాల్గొనదలచిన వారు ఎస్టీలు మాత్రమే అర్హులని తప్పనిసరిగా ఎస్టి కుల ధ్రువీకరణ పత్రం జత పరచాలని కోరారు జంతువద రుసుము వసూలులో పాల్గొనేవారు 20 వేల సాల్వెన్సీ తో పాటు పదివేల రూపాయల డిపాజిట్ చేయాలని షాపింగ్ కాంప్లెక్స్ వేలంపాటలో పాల్గొనేవారు లక్ష రూపాయల శాల్వాన్సీ తో పాటు 30 వేల రూపాయల డిపాజిట్ చేయాలని ,మార్కెట్ ఆసీలు వసూలు వేలంపాటలో పాల్గొనేవారు లక్ష రూపాయల శాలవెన్సీ తో పాటు లక్ష రూపాయల డిపాజిట్ చేయాలని ,పశువుల సంత వేలంపాటలో పాల్గొనేవారు 3 లక్షల రూపాయలు సాల్వెన్సీ తో పాటు రెండు లక్షల రూపాయలు డిపాజిట్ చేయాలని కోరారు .అలాగే డిపాజిట్ తో పాటు పోస్ట్ డిలీట్ చెక్కులు మూడు సమర్పించాలని వేలంపాట కాలపరిమితి 1 ఏప్రియల్ 2024 నుండి, 31 మార్చి 2025 వరకు ఉంటుందని అన్నారు పాట అయిన మూడు రోజులలో పాట మొత్తంలో 70 శాతం చెల్లించిన తరువాత , జ్యుడీషియల్ స్టాంపు పై అగ్రిమెంట్ చేసిన తర్వాత పాట అప్పగించడం జరుగుతుందని మిగిలిన మొత్తం మూడు సమాన వాయిదాలలో 2024 డిసెంబర్ లోపు చెల్లించాలని తెలిపారు.

## ఎంపీ సీట్ మొహమ్మద్ జావీద్‌కి ఇవ్వాలని పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కు వినతిపత్రం

ఖమ్మంటౌన్, మార్చ్ 18(జనంసాక్షి)

సోమవారం నాడు స్థానిక ఖమ్మం జిల్లా సంజీవరెడ్డి భవనం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ఆఫీసు నందు వాళ్ల దుర్గ ప్రసాద్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందిలిఖమ్మం లోక్ సభ స్థానాన్ని (పార్లమెంట్) కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, గత 30 సంవత్సరాలుగా %ూజజ, ూ×జజ% అదేశాలానుసారంగా క్రమశిక్షణ తో నడుచుకుంటూ పార్టీ కి సేవలందిస్తున్న మొహమ్మద్ జావీద్ కి కేటాయించాలి.రాజకీయ చరిత్రలో ఖమ్మం అసెంబ్లీ స్థానాన్ని అత్యధిక సార్లు ముస్లిం మైనారిటీలకు కేటాయించిన ఘనత కాంగ్రెస్ పార్టీ కే చెందింది.1999 నుండి నేటి వరకు ఎంపీ గా, ఎమ్మెల్యే గా, ఎమ్మెల్సీ గా ముస్లిం ల ప్రాతినిధ్యం లేక పోవడం శోచనీయం.మొహమ్మద్ జావేద్ , ఎమ్మెల్యే అభ్యర్థి గా పేరుగాంచి తన సామాజిక వర్గం పెద్దలు యువతో పాటు , మైనారిటీ మరియు పార్టీ పెద్దల, ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నారు..2024 అసెంబ్లీ ఎన్నికల పరిణామాల నేపథ్యం లో గౌరవ పెద్దలు తుమ్మల గారు పోటీ చేయడం జరిగింది.జావేద్ కూడా ఆదేశాలను శిరసా వహించారు మొహమ్మద్ జావేద్ సేవలను గుర్తిస్తూ వారినీ ఎంపీ గా ఎమ్మెల్సీ గా , రాష్ట్రానికి , జిల్లా కి మరియు మైనారిటీ సమాజానికి సేవ చేసుకొని గౌరవ హెూదా కల్పిస్తారు అని ఆశించారు.నేటికీ వారికి ఎటువంటి పదవీ కల్పించలేదు, కాంగ్రెస్ పార్టీ క్యాడర్ మొత్తం ఎంతో ఆష గా ఎదురు చూస్తున్నా నేటికి వారికి ఎటువంటి న్యాయం జరగ లేదు .మొన్న ప్రకటించబడిన కార్పోరేషన్ చైర్మన్ ల పదవులలో కూడా ఖమ్మం కు చెందిన ఒక్క ముస్లిం అభ్యర్థికి కూడా చోటు లేకపోవడం శోచనీయం.ప్రస్తుతం రాష్ట్రం లో అధికారం లో ఉన్న కాంగ్రెస్ పార్టీ, కేంద్రం లో కూడా అధికారం లో రావాలని నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి కట్టుగా పోరాడుతున్న తరుణం లో ముస్లిం మైనారిటీ అయినటువంటి మొహమ్మద్ జావేద్ కి పదవి రాకపోవడం క్రింది స్థాయి కార్యకర్తలు నాయకులను కూడా నిరాశపరుస్తుంది.వెంటనే జిల్లా పెద్దలు, గౌరవ మంత్రులు, తుమ్మల , పొంగులేటి , భట్టి చొరవ చూపి వెంటనే మైనారిటీలకు, పార్టీ కోసం కష్ట పడిన క్యాడర్ ను గుర్తించి సముచిత స్థానం కల్పిస్తూ న్యాయం చేయాలని కోరుతున్నాం.తదనంతరం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ గారికి ఖమ్మం పార్లమెంట్ సీట్ ని మొహమ్మద్ జావీద్ కి ఇవ్వాలని కాంగ్రెస్ కార్యకర్తల సంతకాలు తో కూడిన వినతి పత్రాన్ని సంజీవరెడ్డి భవన్ లో 200 మంది కార్యకర్తలతో ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, రబ్బానీ , గౌస్ , శంకర్ నాయక్, మహమూద్, కందుల శ్రీనివాస్, నీలవేణి, సుగుణ, ముజాహిద్, ముక్రమ్, జానీ, పుల్లగుర పరమేష్, పాషా, నరసింహారావు, రాంబాబు, వసీమ్, ఫరీద్ ఖాద్రి, జానీ పాషా, అబ్దుల్ అహద్, ఖైసర్, ఫరూక్, జాకిర్, నసీర్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు..



## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

### అప్పు ఇచ్చిన వ్యక్తి వేధింపు వల్లే మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఆరోపణ

### మృతదేహాన్ని ఇంటి ముందు వేసి ఆందోళన



పెన్ పహాడ్ మార్చి18 (జనం సాక్షి) : అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జ్ గ్రామ శివారులోని లింగాల రోడ్డు వైపు ఉన్న వేప చెట్టు వద్ద సోమవారం చోటుచేసుకుంది స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం, మిర్యాలగూడ మండలం బి అన్నారం (బొర్రాయి పాలెం) గ్రామానికి చెందిన ఆవుల కోటయ్య(50) అనే వ్యక్తి అన్నారం బ్రిడ్జ్ గ్రామానికి చెందిన పర్వతం చంద్రయ్య వద్ద గత మూడు సంవత్సరాల క్రితం లక్ష రూపాయల అప్పు తీసుకొని ఇవ్వకపోవడంతో గత నెలరోజుల క్రితం కోటయ్య స్వగ్రామానికి వెళ్లి అప్పు చెల్లించే వరకు తనతో పాటు రావాలని చంద్రయ్య కోటయ్య తీసుకొచ్చి తన ఇంట్లో పనులు చేయించుకుంటున్నాడు ఇదే క్రమంలో కోటయ్య సోమవారం రోజు ఉదయం 6:30 నిమిషాలకు గ్రామ శివారులోని లింగాల రోడ్డు వైపు ఉన్న వేపచెట్టుకు ఉరివేసుకొని మృతి చెందాడు గమనించిన స్థానికులు యజమాని చంద్రయ్యకు తెలియజేయడంతో ఘటన స్థలానికి చేరుకున్న చంద్రయ్య కోటయ్య కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి కోటయ్య చెట్టుకు ఉరేసుకుని మృతి చెందాడని తెలిపాడు ముతుని కుటుంబ సభ్యులు మృతదేహం వద్దకు వచ్చి చూసి అనుమానాస్పదంగా మృతి చెందాడని ఆరోపిస్తూ కోటయ్య మృతదేహాన్ని చంద్రయ్య ఇంటిముందు ఉంచి ఆందోళన చేశారు కోటయ్య కుమారుడు శేఖర్ తన తండ్రి మృతి అనుమానాస్పదంగా ఉందని పోలీసులకు ఫిర్యాదు చేయాగ ఘటన స్థలానికి చేరుకున్నాం ఎస్సై పెరిక రవీందర్ కుటుంబ సభ్యులకు న్యాయం చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో సద్దుమణి నా కుటుంబ సభ్యులు పోస్ట్ మటు నిమిత్తం మృత దేహాన్ని పోస్ట్మార్టం నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు మృతుని కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్టు తెలిపారు..



## ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

పెన్ పహాడ్ మార్చి 18 (జనం సాక్షి ) : మండల పరిధిలోని మాచారం గ్రామంలో పేకాట ఆడుతున్న ఆరుగురు పేకాటరాయలను అరెస్ట్ చేసినట్లు ఎస్సై పెటిక రవీందర్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం వాహనాల తనిఖీలు భాగంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా తమకు వచ్చిన విశ్వాసనీయ సమాచారం మేరకు హుజూర్నగర్ కు చెందిన మారిపెల్లి ఉదయ్, బండి అశోక్ కుమార్, బెల్లంకొండ సైదులు, కోదాడకు చెందిన గంధం సాయి కృష్ణ, జగ్గయ్యపేట మండలం షేర్ మహమ్మద్ పేట చెందిన మార్తి సురేంద్ర, అదే మండలానికి చెందిన కచ్చుగంటి శివకృష్ణ పేకాట ఆడుతుండగా పట్టుకొని 5230 రికవరీ చేసి అరెస్టు చేసినట్లుగా ఎస్సై తెలిపారు...

## ఎండుతున్న పంటలకు సాగు నీరిచ్చి కాపాడాలి

### ఎండిన పొలాలకు ఎకరాకు 25000నష్ట పరిహారం ఇవ్వాలి

### తాటికొండ సీతయ్య.., మండల పార్టీ అధ్యక్షుడు



తుంగతుర్తి మార్చి 18 (జనంసాక్షి) సాగునీరు లేక ఎండిపోతున్న పంటలకు సాగునీరు అందించి రైతులు వేసిన పంటలను కాపాడాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాడికొండ సీతయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పచ్చని పైరులతో అలరా రిన పంటలు నేడు.. సాగునీరు లేక బోర్ల లో నీరు అడగంటి పోయి వరి పొలాలు ఎండుతున్న పరిస్థితి ని చూసి రైతులు గుండెలు బాదుకుంటున్నారని అన్నారు. దీంతో పంటలు ఏంటి పోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉండి అప్పుల పాలవుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభత్వం సాగు నీరు అందించడం లో విఫలమయిందని.. ఏప్రిల్ 10వరకు సాగు నీరు ఇచ్చి ఎండుతున్న పంటలను కాపాడాలని.. ఎండిన పంటలకు ఎకరాకు 25వేల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు..పార్టీలు మారుతున్న నాయకులను చేర్చుకునే దాని మీద ఉన్న శ్రద్ధ ఈ ప్రభుత్వానికి ప్రజల సంక్షేమం మీద లేదని అన్నారు. ఈ సమావేశం లో జిల్లా నాయకులు గుండాగాని రాములు గౌడ్.. వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం.. మండల యూత్ అధ్యక్షులు పోగుల శ్రీకాంత్ రెడ్డి. గ్రంథాలయ మాజీ చైర్మన్ గోపగాని రమేష్.. గోపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి లో హిజ్రాల హల్చల్..

### గ్రూపులుగా విడిపోయి మెయిన్ రోడ్ పై ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న వైనం..

తుంగతుర్తి మార్చ్ 18 (జనం సాక్షి)



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో రెండు హిజ్రాల గ్రూపుల మధ్య ఘర్షణ మొదలై సినిమాను తలపించే రీతిలో ఒకరిపై ఒకరు దాడి జాడి చేసుకున్న వైనం సోమవారం మండల కేంద్రంలో జరిగింది. ఎన్నడూ లేని విధంగా హిజ్రాలు ఒకప్పుడు పట్టణాలకే పరిమితమై నేడు వారు మండల కేంద్రాలకు కూడా వచ్చి వివాహాది శుభకార్యాల్లో డబ్బులు డిమాండ్ చేయడం ఆనవాయితీగా మారింది ఈ క్రమంలో రెండు హిజ్రా గ్రూపులు మండల కేంద్రంలో తిరుగుతూ ప్రతి దుకాణంలో యాచిస్తూ ఒక హిజ్రాల గుంపు తిరుగుతున్నారు. ఈ క్రమంలో మరొక హిజ్రాల గుంపు తుంగతుర్తికి వచ్చి యాచిస్తుండడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఆ వాగ్వాదం కాస్త ఘర్షణకు దారి తీసింది.దీంతో రెచ్చిపోయిన హిజ్రాలు వీరంగం సృష్టించారు. విచక్షణ రహితంగా ఒక గుంపు పై మరో గుంపు దాడి చేసుకున్నారు.ఈరోజు సోమవారం సంత కావడంతో మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు వారం సరిపడా సరుకులు, కూరగాయలకు తుంగతుర్తి కి వచ్చి తీసుకెళ్తారు. ఈ కిటకిటలాడుతున్న జనం మధ్య హిజ్రాల గుంపులు వీరంగం సృష్టించడంతో సంతకు వచ్చిన జనం విస్తుపోయి తదేకంగా చూశారు. వారు చేసుకునే వాగ్వాదం, వారి చేష్టలు చూస్తూ ముక్కున వేలేసుకున్నారు. అనంతరం రెండు గుంపులు పోలీస్ స్టేషన్ కు చేరుకోగా పోలీసులు వారిని మందలించి ఇరు వర్గాలకు సర్ది చెప్పారు. వారిని శాంత పరిచేందుకు పోలీసులకు తల ప్రాణం తోకకు వచ్చినంత పని అయింది. ఆ తర్వాత రెండు గుంపులు ఎవరి దారిన వాళ్లు వెళ్లిపోయారు. దీంతో కథ సుఖాంతమైంది.

## గౌరవించే సంస్కారం లేని విద్యాలయం చైర్మన్ వ్యవహార తీరు...?

అంశాల మాదిరిగా మరియు మానవీయకోణంతో కూడా జర్నలిస్టుల పిల్లల చదువులో 50% రాయితీ విషయాన్ని సదరు పాఠశాల చైర్మన్ తో సంభాషించగా. స్పందించిన పాఠశాల చైర్మన్ ఉర్దూభాషను కించపరిచే విధంగా వివక్షకు గురిచేసే విధంగా వ్యవరించారు. అటు ఉర్దూ భాషను.. ఇటు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ఉర్దూ జర్నలిస్టును అవమానపరి చారనేది సమాచారం. కాగా ఖమ్మం జిల్లాలో ఒక డిప్యూటీసియం, ఇద్దరు మంత్రులు, ఖమ్మం జిల్లాలో జిల్లా జర్నలిస్టుల సంక్షేమంపట్ల దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఎంత ఎంతైన వుంది.జర్నలిస్టుల పిల్లల విద్యాభ్యాసం అంశంలో గత ప్రభుత్వాలు అవలం బించిన 50% పీజు రాయితీ అంశాన్ని పకడ్బందీగా అమలు జరుపుతూ.. భాషా తారతమ్య భేదాలకు తావివ్వకుండా తెలుగు,ఆంగ్ల%శీ%,ఉర్దూ భాషలు పత్రిక ఏదైనా కూడా సముచిత గౌరవాన్ని రెస్పెక్ట్ ని ఆ..విద్యాసంస్థ యాజమాన్యం అందించాలని ఉర్దూ పత్రికల సమాజం డిమాండ్ చేస్తోంది.ఉర్దూ మీడియా అంటేనే చిన్నచూపు చూసే వారిపట్ల ఒక డిప్యూటీ సీఎం, ఇద్దరు మంత్రులు, విద్యాసంస్థ చైర్మెన్ వ్యవ హరించిన తీరుకు చెక్ పెట్టాలను ఉర్దూ జర్నలిస్టులు కోరుకుంటున్నారు.ఉర్దూ జర్నలిస్టు సమాజాన్ని కాపాడేవిధంగా కూడా చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టు యూనియన్లు కూడా జర్నలిస్టుల ఔనత్యాన్ని కాపాడాలని ఉర్దూ జర్నలిస్ట్ సమాజం విజ్ఞప్తి చేస్తుంది.

**ఉర్దూ పత్రికతో మాకేంటి పని .....**

ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఒక సెంట్రల్ సిలబస్ చెందిన పాఠశాల చైర్మన్ ఉర్దూ పత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఇన్చార్చి ఐన నేను మా పిల్లల చదువుల ఫీజుల అంశంలో సదరు చైర్మన్ తో మర్యాద పూర్వకంగా సంభాషిస్తే ,స్పందించిన చైర్మెన్ మీకు ఫీజులు చెల్లించే స్థాయి స్థోమత లేనప్పుడు సర్కారు బడుల్లో చదివించుకోవచ్చు కదా అని బాహాటంగానే జర్నలిస్టు సమాజాన్ని, ఉర్దూ భాషను కించపరిచే విధంగా వివక్షకు గురిచేసే విధంగా సదరు విద్యాసంస్థ చైర్మన్ వ్యవహావరించిన తీరు నన్ను కలచివేసింది.ఈ ఘటన ఈనెల 14వ తేదీన మా పిల్లల చదువుల ఫీజుల అంశం గురించి చర్చిం చేందుకు వెళ్లిన నాకు చేదు అనుభవం ఎదురయింది. ఇతర ఉర్దూ జర్నలిస్టులకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎక్కడ ఎవరికి ఇలాంటి పరాభవం జరగవద్దని భావిస్తున్నాను.ఈ అంశం పట్ల ఒక డిప్యూటీ సీఎం, ఇద్దరు మంత్రులు, జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసి వినతుల రూపంలో నాఆవేదనను ఉర్దూ భాషా పరిరక్షణను. సంస్థ చైర్మన్ వ్యవహార శైలి మారాలని ఉర్దూ జర్నలిస్టులు అంటే చిన్నచూపు వివక్ష ఉండకూడదని అంశాలను తీసుకెళ్లేందుకు నేను సంసిద్ధమయ్యానని,ఎహ్ తెమాద్ ఉర్దూ దినపత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఇంఛార్జి,హాఫిజ్ మహమ్మద్ జవ్వాధ్ అహ్మద్ ప్రకటనలో తెలిపారు.

## తెలంగాణ నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో డైరీ ఆవిష్కరణ

మిర్యాలగూడ, మార్చి 18, జనం సాక్షి:

మిర్యాలగూడ ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో 2024 డైరీ ని ఆవిష్కరించారు, మిర్యాలగూడ ఈ ఈ బి రాములు,నీటిపారుదల శాఖ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు టీఎన్జీవోస్ జిల్లా కోశాధికారి మేడి జయరావు ఆధ్వర్యంలో ఉద్యోగులకు డైరీలు పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో డి ఈ ఈ జే కాసిం, డి ఏ ఓ రాములు, నాగయ్య,ఆఫీస్ సూపర్డెంట్ ఎండి మహమ్మద్ హబీబ్ పాల్గొన్నారు.

## మారుమూల గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిన తేజావత్ సూర్యం..

### - తన పిల్లలతో పాటు ఊరిలో ప్రతి పిల్లవాడికి చదువు నేర్పించిన ఉన్నత వ్యక్తి..

### - ఐదు సార్లు సర్పంచ్ గా ..

### - తేజావత్ సూర్యం నాయక్ ...

**బూర్గంపహాడ్ మార్చి 18 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం అంజనాపురం పేరు వినగానే అధికారులకు రాజకీయ నాయకులకి మొదటిగా గుర్తొచ్చే పేరు తేజావత్ సూర్యం నాయక్ మారుమూల గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపారు. మారుమూల తండా నుంచి ఓ ఉన్నతమైన వ్యక్తి ఎదగడం కనీస రహదారులు లేని కాలంలో వీధి దీపాలు లేని రోజులలో వైద్యం సరిగా అంది అందని పరిస్థితిలో ఒక పూట తిని తినని పరిస్థితుల్లో ఊరి ప్రజల్ని ఒక తాటిపై నడిపించి చదువు వల్ల అవగాహన కలిగించి వారి పిల్లలతో పాటు గ్రామ ప్రజల పిల్లల్ని చైతన్యవంతుల్ని చేసి తన పిల్లలతో పాటు ఊరికి పిల్లలకు కూడా ఉద్యోగాలు ఇప్పించి, ప్రభుత్వ కొలువలు, అన్ని రంగాలలో అంజనా పురం విద్యార్థులు ఉండే విధంగా చైతన్యవంతుల్ని చేసిన మహెూన్నత వ్యక్తి తేజావత్ సూర్యం నాయక్. రాజకీయ ప్రస్తావన మేజర్ పంచాయతీ అయిన మొరంపల్లి బంజర్ కి ఐదు సార్లు సర్పంచ్ గా చేసి తనకంటూ ఒక పేరు ప్రఖ్యాతను గాంచిన వ్యక్తి గా గుర్తింపు పొందారు. 2009 అసెంబ్లీ ఎలక్షన్లో అంజనాపురం ఊరి నుంచి ముగ్గురు వ్యక్తులకి శాసనసభ టికెట్ రావడం ఈ ఊరికి రాజకీయ పరంగా కూడా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అంజనాపురం పేరు చర్చనీయా అంశంగా మారింది. ఊరిలో విద్యావంతులు అందరూ గాలిపటాలైతే తాను మాత్రం తాడు లా ఉండి అంజనాపురం గ్రామం పేరు రాష్ట్రవ్యాప్తంగా వినికిడి కలిగేలా తేజవత్ సూర్యం చేశారు.

